**పత్ర సమర్పణ అంశాలు :-**

1. రావూరి భరద్వాజ జీవితం -సాహితీ ప్రస్థానం
2. పాకుడురాళ్ళ నవల -విశిష్టత
3. రావూరి భరద్వాజ నవలలు - సమాలోచన
4. రావూరి భరద్వాజ కథానికా సాహిత్యం - విశ్లేషణ
5. రావూరి భరద్వాజ బాల సాహిత్యం - సమగ్ర పరిశీలన
6. 'జీవన సమరం' కాలము-ప్రత్యేకత

పై అంశాలకు సంబంధం లేకపోయినా రావూరి భరద్వాజ గారికి సంబంధించిన ఏ అంశంపై అయినా పత్ర సమర్పణ చేయవచ్చును. ఎంపిక చేయబడిన పత్రాలు ISBN నెంబరుతో ముద్రించడం జరుగుతుంది.

**నమోదు రుసుము :** అధ్యాపకులు - 500/-
పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు- 250/-

పత్రాలు పంపించవలసిన చివరి తేది : 28-07-2015

గమనిక :- ఈ తేదిలోపు పంపిన వారి వ్యాసాలు మాత్రమే ISBN నెంబరుతో ముద్రించబడతాయి.

పత్రాలను Pagemaker అను 7.0లో టైపు చేసి Open File మరియు PDF File క్రింది మెయిల్‌కు పంపించగలరు.

ఎంపిక చేయబడిన పత్రాల వారు నమోదు రుసుమును క్రింది ఖాతాలో జమచేయాలి. ఇ.వాసు, అకౌంటు నెం.190210100037393.ఆంధ్రా బ్యాంకు, వి.కోట శాఖ.

teluguseminar82015@gmail.com
వివరాలకు :- 9490175017, 9014281126
8985321139

## సదస్సు నిర్వహణ కమిటీ

**అధ్యక్షులు**
**డా.యం.డి. అజహర్ బేగ్**

| సమన్వయ కర్త | సహ సమన్వయకర్త |
| --- | --- |
| ఇ. వాసు | యం. ధర్మారావు |

**సభ్యులు :-**

| | |
| --- | --- |
| 1. యం. విజయశేఖరం | 8. డా.యస్. వసీవుల్లా భక్తియారి |
| 2. యం.యస్. భాస్కర్ | 9. యం.సూర్యశేఖర రెడ్డి |
| 3. కె.వి.చిదంబరం | 10. యం.బాలచంద్ర నాయుడు |
| 4. బి.యల్.లక్ష్మీప్రసన్నలత | 11. బి. నాగశేషాద్రి |
| 5. డా.జి. శ్రీదేవి | 12. పి. నవీన్ |
| 6. యం. సంధ్యారాణి | 13. టి.రఘురామన్ |
| 7. డా.ఎ. శశికళ | 14. పి.జయంతుడు |

## గౌరవ సలహామండలి

డా.ఆర్.రాజేంద్ర రెడ్డి ( విశ్రాంత కళాశాల అధ్యక్షులు )
ప్రొ.తుమ్మల రామక్రిష్ణ ( కేంద్రీయ విశ్వవిద్యాలయం )
డా. యస్.చిన్నరెడ్డయ్య ( ద్రావిడ విశ్వవిద్యాలయం )
డా. ఆర్.రాజేశ్వరమ్మ (శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం)
డా. వి.ఆర్. రాసాని (శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల)
డా. టి.రామచంద్రా రెడ్డి (ప్రభుత్వ డిగ్రీకళాశాల, శ్రీకాళహస్తి)
డా. మన్యం నరసింహులు (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నగరి)
కె. శ్రీనివాసులు రెడ్డి (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పీలేరు)
డా. పి. వరలక్ష్మి (సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాల, చిత్తూరు)
డా. అప్పిరెడ్డి హరినాథ రెడ్డి ( కేంద్ర సాహిత్య అకాడమి యువ పురస్కార గ్రహీత)
పలమనేరు బాలాజీ, (రచయిత, యం.పి.డి.ఓ, పలమనేరు)
వేంపల్లె అబ్దుల్ ఖాదర్ (రచయిత, కలికిరి)
ఎ. గోపి రెడ్డి (కరస్పాండెంట్, సివిఆర్‌యం డిగ్రీ కళాశాల, వి.కోట)
యం. యుగంధర్ రెడ్డి (ప్రిన్సిపాల్, సివిఆర్‌యం డిగ్రీ కళాశాల, వి.కోట)
డా. యస్. ప్రకాష్ (తెలుగు భాషోపాధ్యాయులు)
వి. సంపత్ రెడ్డి (జమ్మికుంట, కరీంనగర్ జిల్లా)
కె. ఈశ్వర్ బాబు (పరిశోధక విద్యార్థి, ద్రావిడ విశ్వవిద్యాలయం)

**శ్రీ వర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పలమనేరు, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్**

ज्ञान-विज्ञान विमुक्तये

# యు.జి.సి. తెలుగు జాతీయ సదస్సు

## తేది : 21& 22 ఆగష్టు, 2015

**అంశం:**

# రావూరి భరద్వాజ సాహితీ వైశిష్ట్యం

**నిర్వహణ**
**తెలుగు విభాగం**
**శ్రీ వర్రచెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల**
**పలమనేరు, చిత్తూరు జిల్లా.**

email : vasu.esan@gmail.com
Cell : 9490175017.

**పలమనేరు గురించి :-**

పలమనేరు పట్టణము మూడు రాష్ట్రాల సరిహద్దులో నెలకొని ఆహ్లాదకరమైన వాతావరణంలో "పేదల ఊటీ"గా ప్రసిద్ధి చెంది, చెన్నై-బెంగుళూరు జాతీయ రహదారికి ఆనుకుని ఉంది. రమణీయమైన ప్రకృతి దృశ్యాలతో, వనాలతో, చూపరులను మంత్రముగ్ధులను చేయు రీతిలో ఎత్తైన ప్రదేశంలో విరాజిల్లుతోంది. ఆంధ్రప్రదేశ్ మిల్క్ సిటీగా పేరు పొందినది.

**కళాశాల, తెలుగు విభాగం గురించి :-**

1983వ సంవత్సరంలో శ్రీ వజ్ర చెన్నారెడ్డి గారి జ్ఞాపకార్థం డిగ్రీ కళాశాల స్థాపించబడింది. నిష్ణాతులైన అధ్యక్షుల నేతృత్వంలో మరియు దాతల సహకారంతో, ప్రభుత్వ ప్రోత్సాహంతో అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ ఉన్నత విద్యారంగంలో నేడు వస్తున్న మార్పులకు అనుగుణంగా మా కళాశాల అన్ని విభాగాలలో నూతన సాంకేతికతను, విద్యార్థులలో ఉన్నత విద్యా ప్రమాణాలను పెంపొందింపచేస్తోంది.

ఆరంభము నుండి నేటి వరకు ఎంతో మంది మా కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించి విద్యా, ఉద్యోగ, పరిశోధనా మరియు వ్యాపార రంగాలలో స్థిరపడిన అశేష విద్యార్థులను సమాజానికి అందించిన ఘనత ఈ కళాశాల సొంతం. సుమారు బిఏ, బిఎస్సీ, బీకాంలలో పది విభాగాలే కాకుండా పిజి విభాగంలో యం.కాం, యంఏ (ఇంగ్లీషు), ఎమ్మెస్సీ (ఫిజిక్స్) కోర్సులతో విజయవంతంగా రాణిస్తూ విద్యాభివృద్ధిలో జిల్లాలో తలమానికంగా ఉంది.

ఈ కళాశాల సువిశాలమైన ప్రాంగణము, క్రీడామైదానము, ప్రశాంతమైన వాతావరణం, విద్యార్థులకు చదువుకోవడానికి వీలైన మంచి గ్రంథాలయం, జె.కె.సి, డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ అధ్యయన కేంద్రంను కలిగి ఉంది.

ఈ కళాశాల నాక్ (**NAAC**) బృందంచే రీఎక్రిడిటేషన్‌లో మే 2015 లో **'బి'** గ్రేడ్ పొందినది.

కళాశాల స్థాపించిన సంవత్సరంలోనే ప్రారంభమైన తెలుగు విభాగంలో అనేకమంది నిష్ణాతులైన అధ్యాపకుల నేతృత్వంలో కొనసాగింపబడి ప్రస్తుతం ఇ.వాసు, యం.ధర్మారావు విధులు నిర్వర్తిస్తున్నారు.

**సదస్సు, నిర్వహణ నేపథ్యం :-**

2000 సంవత్సరాల భాషా చరిత్ర, వెయ్యేళ్ళ పైగా సాహిత్య చరిత్ర తెలుగువారి సొంతం. ఈ సుదీర్ఘ చరిత్ర ఎందరో భాషా, సాహితీ వేత్తలను తెలుగుజాతికి అందించినది. వారిలో జాతీయ స్థాయిలో విశిష్ఠ సాహితీ బహుమతిగా భావించే జ్ఞాన పీఠ పురస్కారాన్ని పొందిన ఉద్దండ సాహితీ మూర్తిత్రయం శ్రీవిశ్వనాథ సత్యనారాయణ, డా. సింగిరెడ్డి నారాయణ రెడ్డి, డా.రావూరి భరద్వాజ.

నిజజీవిత సమరానికి ఎదురొడ్డి నిలబడిసామాన్యంగా జీవిస్తూనే అసమాన సాహితీ కృషి చేసిన వారు శ్రీ రావూరి భరద్వాజ.

ఈయన స్వయం కృషితో సాధికారతను సంతరించుకుని సామాన్యుడి స్థాయి నుండి సమోన్నత స్థాయికి ఎదిగిన అక్షర తపస్వి. ఈయన చదువుకున్నది కేవలం 7వ తరగతి వరకే అయినా అడుగడుగునా ఎదురయ్యే కష్టాలను అధిగమించి వ్యవసాయ కూలీగా, పశువుల కాపరిగా, పేపర్‌బాయ్‌గా పనిచేస్తూ తన17వ ఏట నుంచి రచనలు చేయడం ప్రారంభించారు. వీరి కృషికి ఫలితంగా అనేక అవార్డులు అందుకోవడంతో పాటు, వీరి రచనలు అనేకం ఆంగ్లం, హిందీ, తమిళం, కన్నడం, మలయాళాది భాషలలోకి అనువదింప బడ్డాయి. ఒక నిరక్షరాస్యుడుగా విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన తొలి తెలుగు వ్యక్తికూడా రావూరి గారే.

జ్ఞానపీఠ వంటి మహోన్నత అవార్డు అందుకున్న ఆనందాన్ని కేవలం ఒక్క యేడాదికే పరిమితమై 2013 అక్టోబర్ 18న తెలుగు సాహితీ ప్రపంచానికి దూరమైన రావూరి రచనలలోని గొప్పతనాన్ని అనుభవజ్ఞులైన ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకుల ద్వారా రసజ్ఞులైన పాఠకలోకానికి అందజేయాలనే సంకల్పంతో ఈ సదస్సు ఏర్పాటు చేయడంలోని ముఖ్య ఉద్దేశం.

.............................